సకలజనులు బీఆర్ఎస్ వైపే

గులాబీ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం

- స్వచ్ఛందంగా అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్న అన్ని వర్గాలు
- గ్రేటర్‌లో పండగ వాతావరణంలా క్యాంపెయిన్

సిటీబ్యూరో, నవంబర్ 5(నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థుల హవా కొనసాగుతున్నది. విపక్షాల అభ్యర్థుల ఖరారు..బీ ఫాంల అందజేత, అసంతృప్తుల బుజ్జగింపులతోనే కొట్టుమిట్టాడుతుండగా... బీఆర్ఎస్ మాత్రం ప్రచారంలో తనదైన పంథాను చాటుతోంది. అభ్యర్థులు గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బూత్ కమిటీ కార్యకర్త నుంచి మంత్రులు, ఇన్‌చార్జీల వరకు అందరూ ఒక్కతాటిపైకి వచ్చి అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారం, పాదయాత్రలు, మరోవైపు కలిసివచ్చే నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తూ మరింత బలోపేతం చేస్తున్నారు. మరోవైపు బూత్ కమిటీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలతో మంత్రి కేటీఆర్ పాల్గొని క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపుతూ అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి అభ్యర్థుల గెలుపునకు బాటలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రంగా కాలనీలు, బస్తీలు తిరుగుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్న తీరు పట్ల పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రచారంలో దూసుకువెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల ఆధారంగానే ప్రచారం చేయాలన్న గులాబీ బాస్ కేసీఆర్ ఆదేశాల ప్రకారం అభ్యర్థులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే అస్త్రాలుగా సాగూ లబ్ధిదారులు, వారి కుటుంబాలతో పాటు ప్రజల నుంచి ఆశీర్వాదం పొందుతున్నారు. ప్రత్యర్థి పార్టీల డిపాజిట్లను గల్లంతు చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నారు.

సీతాఫల్ మండి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

టీ వర్క్స్‌లో బెస్ట్ బైట్ బెండింగ్ చాంపియన్ షిప్

600 దరఖాస్తుల నుంచి 25 బృందాల ఎంపిక

టీవర్క్స్‌లో జరిగిన బెస్ట్ బైట్ బెండింగ్ చాంపియన్ షిప్‌లో పాల్గొన్న ఔత్సాహిక ఇంజినీర్లు

సిటీబ్యూరో, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): దేశంలో అతిపెద్ద సమూనాల తయారీ కేంద్రంగా ఉన్న టీ వర్క్స్‌లో ఉత్తమ బైట్ బైండింగ్ చాంపియన్‌షిప్-2023ని ఆదివారం నిర్వహించారు. సెమి కండక్టర్స్ రంగంలోని ఎంబెడెడ్ సిస్టమ్స్‌లో ప్రతిభ, ఆవిష్కరణల ప్రదర్శనను బెస్ట్ బైట్ బెండింగ్ చాంపియన్ షిప్ పేరుతో చేపట్టారు. ఇందులో దేశ వ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక ఇంజినీర్ల నుంచి 600 దరఖాస్తులు వచ్చాయి. రెండు మార్లు జరిగిన వర్చువల్ పోటీ రౌండ్ల తర్వాత 24 గంటల మారథాన్‌ను నిర్వహించారు. ఇందులో బైట్ బైండర్స్ అనే ప్రతిష్టాత్మక టైటిల్ కోసం పోటీ పడేందుకు 25 మందిని ఎంపిక చేశామని టీవర్క్స్ డైరెక్టర్ ఆఫ్ పార్టనర్‌షిప్స్ వీర చప్పి తెలిపారు. బైట్ బైండింగ్ చాలెంజ్ విజేతలను ప్రకటించి, వారికి నగదు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

శాంతి భద్రతలకు నిలయం హైదరాబాద్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్ నవంబర్ 5: దేశంలోనే అత్యంత సురక్షితమైన, శాంతి భద్రతలకు నిలయం హైదరాబాద్ నగరమని సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పీజీ రోడ్డులో ఉన్న ఆర్యవైశ్య భవన్‌లో ఫెడరేషన్ ఆఫ్ పీజీ రోడ్డు కాలనీస్ అపార్ట్‌మెంట్ సొసైటీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ..భాష, ప్రాంతం వేరైనా ఇక్కడ నివసించే వారంతా తమ వారేనన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతున్నదన్నారు. 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపించామన్నారు. 2014కు ముందు పీజీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఎంతో అధ్వానంగా ఉండేదని.. కానీ ఇప్పుడు అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. నగరంలోని గోశాలల్లో జీవాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలందించడంతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గుజరాతీ,జైన్, అగర్వాల్, మహేశ్వరి సమాజ్, రాజస్థానీ తదితర సమాజ్‌లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తలసాని సాయికిరణ్‌యాదవ్, జైన్ సమాజ్ అధ్యక్షుడు యోగేశ్‌జైన్, కార్పొరేటర్ మహేశ్వరి మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరిస్తున్న జైన్ సంఘాల ప్రతినిధులు

ప్రతి ఇంటికీ సంక్షేమం

నియోజకవర్గంలోని ఒకటో వార్డు పరిధిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, నవంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఒకటో వార్డు పరిధిలోని కడక్‌పురా, నేతాజీనగర్‌లో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని గర్తు చేశారు. అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో మార్కెట్ డైరెక్టర్ రామకృష్ణ, వార్డు అధ్యక్షుడు నర్సింహా రావు, హుసేన్ ఖాన్, పద్మ, ప్రభు గుప్తా, బద్రుద్దీన్, మధు, ఇక్బాల్, ఆరిఫ్, ముక్తార్, రిజ్వాన్, సమీర్, సతీశ్, వెంకట్, శ్రీధర్, విజయ్, అశ్వాక్, శంషాద్, శ్రవణ్, కిశోర్, అనిల్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, సతీశ్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,తదితరులు

కాచిగూడ, నవంబర్ 5: ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సంఘసేవకుడు ఎస్.అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్‌లోని చెప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు 240 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడం ఖాయమన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి మరోమారు అవకాశం ఇవ్వడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంకట్‌రెడ్డి, ఎర్ర భీష్మాదేవ్, రవీందర్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, నర్సింహా రెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, మధుసూదన్, మల్లేశ్‌యాదవ్, వినయ్‌కుమార్, గోకుల్‌సింగ్, పీఆర్‌రెడ్డి, శివ కుమార్, రవీందర్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాయదుర్గంలో ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 5 : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబాతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులతో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన పలు పథకాలను గెలిచిన తరువాత విడుతల వారీగా అమలు చేస్తారని తెలిపారు. ఆసరా పింఛన్ రూ. 2016 నుంచి 5016కు పెంచనున్నట్లు, 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా– ప్రతి ఇంటికీ ధీమా పథకం కింద రూ.5 లక్షలు బీమా కల్పిస్తామన్నారు. రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ, దివ్యాంగులకు రూ. 4016 నుంచి 5016కు పెంచనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ రూ. 400 గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెన్నంరాజు, గణేశ్ ముదిరాజ్, శ్రీనుపటేల్, రాజు యాదవ్, లడ్డూ ముదిరాజ్, సంపత్, సతీశ్ ముదిరాజ్, జంగయ్య, నరేశ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

గౌతంనగర్ డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 5 : బస్తీల్లోని పేదల సంక్షేమానికి కృషి చేస్తామని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతంనగర్, అల్వాల్, మచ్చ బొల్లారం, వెంకటాపురం, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... బస్తీల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నానని, స్వయం ఉపాధి కల్పించడానికి కృషి చేస్తామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఇప్పుడున్న ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు. సొంత స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందజేస్తామని, ఇంటి స్థలం లేనివారికి డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసిందన్నారు. గుట్టలపై నివసిస్తున్న పేదలు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని, రవాణా సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీతరాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, రాముయాదవ్, అమీనుద్దిన్, ఖలీల్ పాల్గొన్నారు.